12 పేజీలు అణా:  స్థాపితం 1930  R. No. M. 3152

# జమీన్ రైతు

పచ్చేవారంలో "విశ్వమోహిని" మీద 'హాలికుని' విమర్శన చ ద వం డి—.

★

—సంపాదకుడు నెల్లూరు వెంకటాౘమానాయుడు.

సంపుటం 11 | శుక్రవారము : నెల్లూరు : 22—11—40. | సంచిక 47

# వెంకటగిరిలో - కొరడా దెబ్బలు

"చెఱువులు తెగెనంచు- చెప్పుకుంటేమాదు
మొరలే పెడచెవి బెట్టుతారు- కలవు
కాటకాలన చూడరారు- శిస్తు
తిరువుబెట్టి గుంజుతారు- వీరి
కలుకుపాలనవేగ- కడదొలచుమోదేవ
—మాకొద్దీ జమీందారీపొందు"

## పీఠిక.

"చెరువు మరామత్తు చేయని కతమున వర్షాలతో వనే వదలిపోరాదు" నని రైతులు వర్ష దేవతను ప్రార్థించడమే మానుకున్నారు. కాని దానం కట ఆది కురిసినప్పుడు రైతులతప్పేముంది. రైతులతప్పులేదు; దివాన్ పేష్కారన్నట్లు రాజాతప్పూలేదు; ఇక దేముడిదే యీతప్పు. చెరువులు మంచి స్థితిలోఉన్న గవర్న మెంటు గ్రామాల్లో కురిసినవర్షం, దుర్గంధభూయిష్ట పరిపాలనగలిగి, రిపేరి ఎట్లాటిదో ఎరుగని చెరువులుగలిగిన వెంకటగిరి ఎస్టేటులోగూడా కురిపించడమునేది దేముడితప్పగాని మరెవరి తప్పుగాదు.

## మొన్నటి వర్షానికి తెగిన చెర్వులు

కరబల్లవోలు
భట్లకినుపూరు
నెమళ్ళూడి
పున్నేపల్లి
మర్లపల్లి
ముచ్చలగుంట
మైలాంగం
అగ్రహారపుపేట
అన్నమేడు
ఆరూరు
గొట్టిపల్లె
ఉప్పలమర్తి
తన్నమాల
తంబుగారిపాళెం
జువ్వలపాళెం
కోగిలి
కుప్పారెడ్డిపాళెం
పండ్లూరు
బాలసముద్రం

ఇంకా ఎన్నో? — ఎన్నో?

ఇప్పటికి మాకు తెలిసినవివి. ఇంకా విపరీతంగా ఎన్నో తెగినట్లు వదంతిగాఉంది. ఇవన్నీ (1 తప్పు) మాలూరుపేట డివిజనువే వనీగూడా మీకు చెప్తున్నాము. ఇక తక్కినతాలూకాల్లో ఎక్కడెక్కడ ఎన్ని చెరువులు తెగినవో తెలియదు.

ఓటిచెరువులుగనన్నాఉంటే కొద్దో గొప్పో నీళ్లునిల్చేవి. ఇప్పుడో యీ తెగిపోయిన చెర్వులలో పలిమెడునీళ్లుగూడా నిల్వవు. పున్నేపల్లి చెర్వు 5 చోట్ల గండ్లుపడినవట. ఇక వీటిక్రింద పైర్లుపోవడమేగాదు శిస్తుగూడా రిమీషనివ్వరు. వచ్చినట్టు కట్టుకోవాలె. గతఫసలీకి ముందుఫసలీలో కటికక్షామం. చిట్టెడుగింజలు కాలేదు. ఆసన్నానికినీళ్లకు అలమటించారుప్రజలు. అలాంటి ఫసలీశిస్తులుగూడా ముజరా ఇవ్వకుండా వసూలు చేసింది యీకఠినఎస్టేటు.

కావున చెరువులు తెగినవారంతా రిపేరు చేయించమని అట్లా చేయకపోతే ఫలితనష్టానికి జవాబుదారిఅవుతారనీ ఒకరిజిస్టరుఅర్జీని జమీందారుకు వెంటనే యిచ్చి తర్వాత సబ్ కలెక్టరు వద్దగూడా పిటీషన్ దాఖలుచేయవలెను.

ఎస్టేటుగారూ!

దయయుంచి వెంటనే తెగిపోయిన చెర్వులు బాగుచేయించండి. పండని వాటికి ముజరా లివ్వించండి. కోర్టుకు ఎక్కించబోకండి.

—రైతు.

---

గుంటూరుప్రెసిడెంటు భూపతిగారు, బోర్డు సెక్రెటరీపదవిని ఇదివరకు వంగోలుబోర్డులో పనిచేసిన వ్యక్తికివ్వకుండా జస్టీసు కులాలంకార రా॥ బ॥ కొసరాజు రామయ్యచౌదరిగారి ఇలాకా కొత్తమనిషికిస్తానంటాడట. అది పిపీలికాది బ్రహ్మపర్యంతం ఉండే ఏప్రాణికోటి సమ్మతించడంలేదని తెలుస్తున్నాం. పాదరీ! కాలు బురదలో వెయ్యబోకు జాగ్రత్త!!

❋

"రామసుబ్బమ్మగారు యెడ్డ..." ఈవిషయంలో పొద్దుటూరువారేమో అపవాదాలువేస్తున్నారు. అవి అబద్ధమనే మేము నమ్మతామనుకోండి. మీరుగూడా కాలుజారకుండా అడుగుబెట్టాలె తల్లీ!

❋

ఆంధ్రమండలాలను నైజాము పెత్తనంకింద కిస్తారంగ ఆనే ఆందోళన అకాల గోపాలంలో వెర్రెత్తిస్తున్న యీఆపత్సమయంలో దానకర్ణుడు కోటిరెడ్డిగారు సతీసమేతంగా హైదరాబాదు వెళ్లి పైటుగెస్టుగాఉంటూ యిచ్చిన ఉపన్యాసములో ఘనతవహించిన నైజాముగారు కొన్నిషరత్తులనంగీకరించినచో ఆంధ్రులు నైజాముపాలన క్రిందకు రావటానికి సంతోషంగా అంగీకరిస్తారని సెలవిచ్చారట.

ఓరెడ్డీ! నీకవడయా యీ పెత్తనంయిచ్చింది? "పీనుకు పెత్తనమిస్తే తలంతా తెగదిన్నదట." అట్లున్నదే తమనాయకత్వం. దేముడిధర్మాన ఆనాడు మంత్రిత్వం నీచేతిలోపెట్టకుండబట్టి సరిపోయింది. ఆమంత్రిత్వమేవుంటే యీపాటికి ఫర్మానావ్రాసి ఆంధ్రదేశాన్ని నైజాముకు దఖల్ పరిచేఉండువు కాబోలు?

మరెక్కడా యీలాంటిఅవ్యక్తపు విషయాలు పైటపెట్టబోకు నవ్వితోతారు. నవ్వడమేగాదు అనుమానపడతారుగూడా.

❋

కృష్ణాజిల్లాబోర్డుపాలన కుళ్లిపోయింది. డాక్టర్ గంతా 24 తేది మీటవుతున్నారు అపకేమ్ చేయడానికి. "అంగవ్రాతములో చికిత్సకుడు దుష్టాంగంబు ఖండించి శేషాంగ శ్రేణికి రక్ష సేయుక్రియ" అన్నట్లు అకుళ్ళిపోయిన అంగాన్ని వెంటనే తీసివేయడం మెరుగు. లేకపోతే యితర బోర్డులకుగూడా ప్రాకుతుంది అవ్యాధి.

❋

మద్రాసు గవర్నమెంటు చీఫ్ సెక్రెటరీగా కోంటి రామమూర్తి ఐ. సి. యస్. గారిని నియోగించారు. ఇది ఆంధ్రులకేగాదు భారతీయులకు కూడ యిదివరకెప్పుడు లభించని తెలుకుని చెఱుకుపాలవంటి తియ్యటిఉద్యోగం. ఔను! ఇది అపూర్వమే కావచ్చు. అయితే ఇందులో భారతీయులకు ఒరిగిపడ్డ బంగారు కొండేమిటి? ఓ పిచ్చివిద్యాయిల్లారా! ఈ యన్యతకాండంలో రహస్యంగా దాక్కున్న విషగుళిక ఏమిటో తెలుసా? రాజగోపాలాచారి మొదలు రాట్నం ముందు కూర్చున్న ముసలమ్మదాకా మన కోంటిగారి సమర్థనీయమైన కలంచేతనే నిమ్మళంగా శిక్షింపబడేయవచ్చు.

ఓ తెల్లదొరతనమా! మేముకోరేది మా గాంధిగారికి వైస్రాయిపదవిగాదు; దేశానికి సంపూర్ణస్వాతంత్ర్యం. అది యివ్వావంటే యీచీఫ్ సెక్రెటరీపదవి కావాలన్నా మాకేకటాక్షికే యిస్తాం. గవర్నరు పదవీగూడా కావాలంటే మీ యర్రస్క్రీన్ ప్రభువుకే యిస్తాం. మాకు కావలసింది పెద్దతాళాలుగాని పరాయిఉద్యోగంగాదు.

❋

పుల్లారెడ్డి కమీషనరు నియమించుగూడా అంతింతై రెడ్డోరి సున్నాదికాంతయిన తర్వాత ప్రభుత్వం అర్థతప్పు దిద్దుకొని జనవరిదాకా సెలవిచ్చారు గనుక ఉంచారు. ఈలాంటి వాటికంతా గొల్లదొరలతో నింపాలనుకున్న ప్రభుత్వం చీఫ్ సెక్రెటరీపదవి మాత్రం మన నల్లదొర కెందుకిచ్చిందో మీకర్థమైందా?

---

## నెల్లూరు 8 మంది.

———

ఆ. భా. కాం. సభ్యులు 8 గురు, కాంగ్రెస సభ్యులు 6 గురిలో గోపాలరెడ్డిగారిని ఆ. భా. కాం. సభ్యునిక్రింద మినహాయిస్తే నిల్వ 5 గురు వెరసి 8 మంది సత్యాగ్రహుల వివరం:—

(1) గోపాలరెడ్డి (2) బెజ్జెలకంటి రాఘవయ్య (3) వంగల్లు కోదండరామిరెడ్డి (4) బద్దిపూడి వెంకటనారాయణరెడ్డి (5) కమలం సుబ్బమ్మగం (6) పెరుమాళ్ల నాయుడు (7) రేబాల సుబ్బరామిరెడ్డి (8) ఓరుగంటి వెంకటసుబ్బయ్య.

వీరిలో ఓరుగంటి వైను అడుగుతున్నాడట. వంగల్లు డిసంబరు ఆఖరున. తక్కినవారు ఎప్పుడైనా రెడీ. ప్రథమంలో 26 తేది గోపాలరెడ్డిగారు, 30 తేది బద్దిపూడి ఉండవచ్చునని వార్త. గోపాలరెడ్డిగారు యల్లయపాళెములో, బద్దిపూడి మాలూరు పేటలో సత్యాగ్రహం చేయవచ్చు.

———

## సత్యాగ్రహ సంరంభం.

విదర్భ రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బ్రిజ్ లాల్ బియానీగారిని అకోలా మేజిస్ట్రేటుగారు ఈ 19 దీ ఉదయం విచారించి ఒక సంవత్సరం కఠినశిక్ష విధించారు.

*

మాజీ మద్రాసు ఆరోగ్యశాఖ మంత్రి డాక్టరు టి. యస్. యస్. రాజన్ గారు ఈ 19 దీ రాత్రి సుమారు 8 గం॥లకు రక్షణచట్టపు 129 వ రూలు క్రింద తిరుచినాపల్లిలో అరెస్టుకాబడి సెంట్రల్ జెయిల్లో డిటెన్యూగా నుంచబడిరి.

*

ఆంధ్ర ప్రథమ సత్యాగ్రహి దేశభక్త కొండా వెంకటప్పయ్యగారు, 25 తేది నీరు గుంటూరులో సత్యాగ్రహం ప్రారంభింతురు. మాజీమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు ఈనెల 26 వ తేదీ సత్యాగ్రహం ప్రారంభించవచ్చు. తర్వాత బహుశా డి. వెంకటనారాయణరెడ్డివంతు వస్తుంది కాబోలు?

*

### సత్యాగ్రహ విధానంలో మార్పు.

ఇకమీద ఉపన్యాసాలు ఇవ్వకుండా, యుద్ధ వ్యతిరేక నినాదాలుమాత్రం చేస్తే చాలునని గాంధీజీ సత్యాగ్రహులకు ఆజ్ఞయిచ్చినట్లు తెలుస్తున్నది.

### సత్యాగ్రహం జేయకముందే సత్యాగ్రహులు అరెస్టు జేయబడుతున్నారు.

బొంబాయి మాజీప్రధాని సత్యాగ్రహి బి. జి. ఖేరుగారు 21 వ తేదీ ఉదయం 8 గంటలకు ఇండియా రక్షణచట్టం 129 వ సెక్షను ప్రకారం అరెస్టు చేయబడినారు.

సత్యాగ్రహి మొరార్జీదేశాయి, మాజీబొంబాయి రివిన్యూమంత్రి 20 వ తేదీ ఇం. ర. చట్టం సె 129 ప్రకారం సాయంత్రం అరెస్టుచేయబడినారు.

★

ఇండియాకంతకు ప్రథమ స్త్రీ సత్యాగ్రహి ఆచంట రుక్మిణమ్మ (మాజీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకరు)గారు అరెస్టుచేయబడి నవంబరు 20 వ తేదీన ఇం.ర.చ, సె 38 (5) 381- (బి) ప్రకారం 1 సం॥రం విడిఖైదు, శిక్షవిధింపబడినారు.

---


# దుష్టులకు దూరంగావుండాలి అంటారు; కాని,




దుష్టులేవచ్చి మనమీద పడుతూ వుంటే?

?

మీరు ఆలోచించి సమాధానం చెప్పుకోవలసిన పెద్దసమస్యలలో యిది వొకటి.

★

అతడు

సంఘ సంస్కారము పేరుతో స్త్రీలను చెరపడమే తన ప్రధానాశయంగా పెట్టుకున్నాడు. కాని ధర్మ చింత గల మహిళా మణులు ఆ దుర్మార్గాన్ని అరికట్టలేరూ?

అదే మీరు యీ చిత్రంలో చూస్తారు. స్త్రీ శక్తిలోని ఉత్కృష్టతను యీ చిత్రం చాటుతుంది

బుకింగు వివరములకు ఫేమస్ ఫిలింస్ సర్క్యూట్, నెల్లూరు.

# "విశ్వమోహిని"

—సంగం జానకిరామయ్య,
బి. ఏ. బి. ఎల్.

విశ్వమోహిని వెలువడింది. కథ, రచన, నటన, ఆధ్వర్యం, యావత్తూ యరగుడిపాటి వారివే. తక్కుంగల నటీనట బృందమంతా వారేరుకున్నదే.

కథాంశం ఇప్పటికి వెలువడిన సాంఘిక తెలుగు టాకీలన్నిటికంటే ప్రామాణిక దృష్టిలో మిన్నగనున్నది. పద్మనాభం "ఆంధ్రబ్రోకర్సు" కంపెనీకి యజమాని. అతనివద్ద పురుషోత్తమరావు గుమాస్తా. ఆషాఢభూతివలె నమ్మకమును సంపాదించుకొని సందుజూచి పెట్టెలుదించి సర్వమును హరించితానే యజమానియై పద్మనాభం గారిని కట్టుబట్టలతో వెళ్లగొట్టాడు. పురుషోత్తమరావుకు మోహనరావను కుమారుడు. పద్మనాభంగారికి సుశీలయను కుమార్తె. వీరిరువురికి పరస్పర ప్రణయం కుదిరింది. ప్రేమ పల్లవించి వివాహంకూడా అయింది. ఇది ఒక చిత్ర సంఘటన. (Intriguing Situation) కథఅంటే ఇట్టిది. చివరకు ఎట్లగునో అని ప్రేక్షకులను సందేహంలో నింపుతుంది. అట్లుగాక అనంగా అనంగా ఒక డాక్టరు. ఆ డాక్టరు చాలామంచివాడు. తెలివైనవాడు. ఆడాక్టరుకు ఒక భార్య. ఆమెచాలా చక్కనిది. భర్త అంటే ఆమెకు పంచప్రాణాలూనూ. ఆయన కువిధివశాత్తు వేశ్యాసంపర్కం కలిగింది. త్రాగుడు కూడా అలవాటైంది. ప్రాక్టీసు పోయింది. డబ్బు పోయింది. పక్కరై చివరకు బాగుపడ్డాడంటే ఇది కథ అనిపించుకోదు. ఇది సంగ్రహ జీవితం కావచ్చు. లేక జీవితంలోని ఒక interesting period కావచ్చు. కాని "కథ" అనిపించుకోదు. నేటికాలానికి తెలుగు తెరమీదికి నిజమైన కథను దిగబెట్టిన రావుగారు ధన్యులు.

రచన:- సజాతీయమైన తెలుగుపద్యాలు లేకపోవడం గొప్పImprovement, వచనం, పద్యం పాట, అను త్రిమూర్త్యాత్మకమైన ఆంధ్ర టాకీలోకంలో నుండి పద్యాలను తీసివేసినందుకు రావుగారు వంద్యులు. రాబోవు చిత్రంలో పాటలనుగూడా తీసివేసి "వీరో నారాయణోహరిః" అని ఆదర్శనీయంగా చేయుమని నాసలహా. సమర్థుడైన నటుడు మాటచెప్పినా పాటకంటే మెరుగుగా ఉంటుంది. పాటలు లేకపోతే ప్రజాను మోదం పొందజాలదనుకుంటే అక్కడక్కడా ఏ అరియక్కుడిగారి చేతనో, లేక చెంబై చేతనో నాలుగు కృతులు పాడించవచ్చు. వ్రతం చెడ్డా సుఖందక్కుతుంది.

నటన:- లో ఎక్కడాకూడా లోపాలులేవు. అందరూ తమ తమ పాత్రలతో సాయూప్యాన్ని పొంది ఉచితరీతిగా నటించారు. నటన అంటే ఏదో పెద్ద బ్రహ్మాండంగా ఉండాలనే ఉద్దేశం నశిస్తే మంచిది. ఉచ్చారణ నటన నేటికాలానికి దేవలోకాన్నించి మానవలోకానికి వచ్చినవి. స్వభావ సిద్ధంగాఉంది నటనావ్యవహారమంతా. ఇంగ్లీషు నాటకాల్లోవలె ఉంది చిత్రంలోని సంభాషణ యావత్తు. ఫోనులో పద్యం పాడించని దానికే మురియుచున్న పాఠకలోకం కృతజ్ఞత చూపదా ఈ స్వాభావిక పద్ధతికి? చిత్రంలో హీరో మొదలు బండివానిదాకా కడుసమర్థతో నటించారు. వెల్లని నాణ్యమొక్కటి కూడా లేదు. ఎప్పుడూ ఎక్కడా ఆంధ్రనటీమణులయందు కనివినని Culture కూడా హేమమోహంలో ద్యోతకమైంది ఈఫిల్ములో. అక్కింగు సర్వతోముఖంగా ఉంది ఈచిత్రంలో. ప్రత్యేక ప్రశంసకు అందరు అర్హులే. డైరెక్టరు, పకీరంచేత అద్భుతంగా నటింపజేశారుకాని బాండుమాస్టరు పని కర్నాటక పక్కికి విరుద్ధమేమో? ఆధ్వర్యం అంటే- డైరెక్షన్ ఈ ఫిలింలో మరీమరీ ప్రశంసింపవలసిన విషయం. కథావస్తువులో నేమి, పాత్రల పరిణంలోనేమి, నటనలోనేమి, రక్తిలోనేమి, భుక్తిలోనేమి ఇందులోఅతి అమోఘంగా చలించింది. మచ్చుకైనా లోపంలేదు.

సౌండు, ఫొటోగ్రాఫీ మొదలైన సాంకేతిక విషయాలు నాకు శాస్త్రరీత్యా తెలియవుకాని చూస్తే బాగుందా బాగులేదా అనిచెప్పగలను. సామాన్య దృష్టిలో బాగున్నవి. శాస్త్రజ్ఞులేమంటారో?

ఈఫిల్ములో నాకుతోచిన లోపాలు రెండు మూడున్నవి.

విశ్వమోహిని ఫిల్ములో పనిచేసి ఉదరపోషణ చేసుకుంటున్నది అనేది కథాంశం. ఇక ఆఫిల్ము గొడవ అంతకంటే జాస్తి అక్కరలేదు. కొంతజాస్తిగానే తెరలోపలి ఫిల్ము విషయాలు చూపెట్టారు. ఇదికొంచం అతిదృష్టియేమో?

కుకవినింద అనేది కవి సాంప్రదాయమే గదా? అట్లే కుడైరెక్టరునింద టాకీసాంప్రదాయమైనదా? అయితే మంచిదేకాని ఏమప్రసిద్ధుడైన వై. వి. రావువంటి డైరెక్టరో డైరెక్టరుమ్మన్యుని నిందించడం బాగానేఉంది. కాని నానాభ్రష్టుపట్టించి చచ్చిచెడి శాయంగల విన్నపములని రిపేర్ రూపంతో తెరమీదికివచ్చి నాలుగు రోజుల్లోనే తోకముడుచుకొనిపోయిన ఫిల్ము డైరెక్టరులుకూడా పడ్డెద్దురు నిందపెట్టడం హాస్యాస్పదం. యీ ప్రసక్తి లేకుంటేనే మంచిదని నా సలహా.

మొత్తంమీద ఇప్పటికి తెలుగులో వెలువడిన అన్ని సాంఘికచిత్రాలకంటే ఇది చాలా మెరుగుగాను ఆదర్శవంతంగానూ ఉన్నది. రాబోయే పిలిం ఈస్వల్పలోపాలుకూడా లేకుండా వస్తుందని ఆశిస్తున్నాను.

— —

## డైరెక్టర్లకు సలహా

రాజమండ్రి మహిళాసభవారు ఫిలిం డైరెక్టర్లకు యీక్రింది రెండుసలహాలనిచ్చిరి.

తెనుగుసినీమాల్లో పాడేపాటలు హిందీపాటల వరుస ననుకరించుట పరిపాటైపోయిందనియు, ఇది ఆంధ్రులకు కళంకదాయకమనియు, తెనుగు సంగీతంలో అనేక కొత్త రాగాలు కలవనియు, కావున ఈలోటును సవరించుటకు మ్యూజిక్కు డైరెక్టరులను, ఫిలిం డైరెక్టరులను కోరుచు ఒక తీర్మానం గావించిరి.

ప్రాచీన నాటకలక్షణాల్లో రంగ స్థలమున భోజనాలు, శయ్యాగృహము, మరణము, మున్నగునవి నిషేధించిరనియు, అనియమాలు ఫిలిములలో పాటించనందున అనేక అనర్థాలు వస్తున్నవనియు ప్రీతిని నవరించమని కోరుచూ మరొక తీర్మానమును గావించిరి.

— —

## స్టూడియో వార్తలు

గాంధిచిత్రం తయారైంది తెలుగులో కూడా లోకోత్తర పురుషుని అనన్య జీవితాన్ని చిరస్థాయిగా చిత్రం రూపాన్ని కల్పించిన హేమలతా పిక్చర్సువారు వంద్యులు.

♦

"షైలక్" కమికచిత్రమైనా తెనుగువ్యాఖ్య కల్పించారు. షేక్స్పియర్ నాటక రచనాన్నత్యాన్ని చవిజూస్తారుగా.

♦

రోహిణివారిచిత్రాలుకూడా వస్తున్నవి

♦

కాలచక్ర నిర్మాతలు వేరొకంపెనీ కట్టుచేస్తున్నారు.

♦

మీరాబాయి, భూకైలాస్, గాంధి, ధర్మపత్ని యివన్నీ డిసంబరులో విడుదల కాబోయ్యే చిత్రాలు.

— —

## మీరాబాయి

డిసంబరు 15 తేది
నెల్లూరులో

—

మాలస్థాపేశ్వరస్వామి సహాయార్థం పై నాటకము ప్రదర్శించబడును-
యిందులో యరగుడిపాటి, నాగరాజరావు, రంగస్వామి అయ్యంగార్ (విశ్వమోహిని తండ్రి), అనంతభట్ల అదిశేషయ్య (మీరాబాయి) గారలుపాత్రలు ధరింతురు.
('మీరాబాయి' పాత్రనుగూర్చి) "స్థానమే నిర్వహించగలడని ఇదివరలో అనుకొనుచుంటిమి- కాని ఇప్పుడు ఈయన ఆ రెంగను తీర్చినాడు"

—జమీన్ రైతు.


షైలాక్ లేక వెనిస్ వర్తకుడు

**22-11-1940**

బెజవాడ: లక్ష్మీ టాకీసు

ఏలూరు: కేసరి టాకీసు

లో విడుదల

ఇతర తెలుగు కేంద్రాలలో
విడుదలకు యెదురు చూడండి.




నిజాం, మైసూరు, ఆంధ్రరాష్ట్రాలకు డిస్ట్రిబ్యూటర్లు:
హేమలతా పిక్చెర్సు,
61 గోవిందప్పనాయక వీధి, మద్రాస్.





నకలుమందులను చూచి
మోసపోకుడు.
40 సంవత్సరములుగా ప్రఖ్యాతి
జెందిన దివ్యామృతము





# అ మృ తాం జ న ము




## తామర మందు

సకలవిధములైన చర్మ
వ్యాధులను రెండేపూతలతో
నిర్మూలము చేయును




## రు 5000 బహుమతి

## 24 గంటలలో మీరు యౌవనులు కావచ్చును

“గోల్డన్ పిల్సు” ఆశ్చర్యకరమైన శాస్త్రప్రకారము తయారు, దీనిని సేవించ మొదలుపెట్టిన 24 48 గంటలలోనే 15-80 సం॥ చిన్నవారగుదురు. ఆశ్చర్యమును కలిగించును. దేహదార్ఢ్యము, శక్తి, విస్ఫురము, సచ్చత్తువ, దీపము, జ్ఞాపకశక్తి తగ్గుట, నరముల చేటుత్వము గర్గుట, వరుస రక్త ద్రవ్యట్టకిపోవుట చిరాకు, మానసిక శారీరక బలహీనత మున్నగువాటివలన మీరు బాధపడుచుండిన మీకు క్రొత్తఆశ పుట్టును. ప్రసిద్ధిగాంచిన ఈ మందు మీకు యౌవనచతుర్యమును శక్తిని చేకూర్చును. దీని అద్భుత ప్రభావమును స్వీట్లరెండుతో మొక్కలు, నెల్లిపిని వాడిమోదిరి వాడిన అడుగుకూడా వెళ్లీ మామూలు సహజమైన గంటలు వచ్చినవి. ఇవి నరములు చటుత్వము చేకూర్చును. వారములో 5-30 పౌనులు తూనికి హెచ్చును. తెలిసిన వెంట్రుకలు శాశ్వతముగా నల్లబడును. వృద్ధులకు సహజమైన క్రొత్తదంతములు వచ్చును. చర్మమునకు కోమలత్వము ఏర్పడును. ముఖలావణ్యము అవయవ సౌష్టవము నాటికి నాడురెట్లు అధికమగును. యౌవనములో నున్నప్పుడుండు ముఖవర్చస్సు, లేతప్రాయపు కోమలత్వము మృదుత్వము ఏర్పడును. వెంటనే “గోల్డన్ పిల్సు” సేవించ మొదలిడుడు. దానిగుణము మీకే తెలియును. మందు సేవించుటకు ముందు మీతూనిక తెలిసికొనుడు. అద్దములో శరీరకాంతిని చూచుకొనుడు. వారము దినములైన తర్వాత మళ్లి అద్దములో చూచుకొని “హైరాగిరిట్క్” ప్రభావముగమనింపుడు.

“దిగంబరము” శాసుగా వాడుకలోనికి తీసుకొని వచ్చుటకుగాను కొంతకాలము వరకు సీసా ఖరీదు రు. 3/- దీని అసలు ఖరీదు సీసా రు. 15/- కొన్నాళ్ళయినతర్వాత అసలు ఖరీదు చార్జి చేయబడును. ఇట్టి అద్భుతములకు జీవితములో బహుకొద్ది అవకాశములే వచ్చుచుండును. నేడే ఆర్డరుచేయుడు. రేపటికి ఆలస్యము కావచ్చును.

హెచ్చరిక:—మా అద్భుత పరిశోధనలో ప్రభావము లేదని ఋజువుచేయు శాస్త్రజ్ఞునకు, వైద్యునకు, లేక పౌరునకు రు. 5000 రొక్కము బహుమతి యొసంగబడును. క్యాటలాగిపాం.

అభయం అన్ని ఋతువులలోను, అన్ని కాపులలోను, స్త్రీపురుషులు, పిన్నలు పెద్దలు అందరూ వాడవచ్చును. 60 మాత్రలు రు. 5/-

డా. ఎ. సాంబమూర్తి, చికాకోలు.

మోతాదు ప్రతి
ఇంజక్షనువలె పనిచేయును

## ఎలిగర్ శాండల్ జి

అన్ని సెగలకు గంటలలో పనిచేయును.

రెండు మోతాదులలో సగము గుణము. నాల్గుమోతాదులలో పూర్తి గుణము.
ఆరు మోతాదులలో శాశ్వత గుణము. పత్యం లేదు! పిచ్చికారి లేదు!
గనేరియా ఎంతకఠినమైనదైనను, ఎట్టిమొండిజాతిదైనను, ఎంతపాతదైనను, ఎంత భయంకరమైనదైనను గంటలలో పనిచేయును. క్రొత్తవాటిలోగలుగు చురుకు మంట నిముషములలోతగ్గును.
గనేరియాను రూపుమాపి, ఇంద్రియమును గట్టిపరచి క్రొత్తరక్తమును పట్టించి
మిలమిలలాడు తేజస్సు, ఉల్లాసము గలిగించును.

ఒక్క మోతాదు గల పెట్టె 1.కి రు 0—13—0. వీ. పి. చార్జీలు ప్రత్యేకము.

సోల్ డిస్ట్రిబ్యూటర్సు: **ఆణి అండు కో, బెజవాడ.**

నెల్లూరుజిల్లాకు ఏజంట్లు:—సి. సుబ్బారావు & సన్సు, నెల్లూరు.

స్టాకిస్టులు::—డి. సుబ్రమణ్యాం, కావలి; వెంకటేశ్వర అండ్ కో, నెల్లూరు; M S. రామా ఫార్మసి, ఆత్మకూరు; అల్లూరుడ్రగ్ స్టోర్సు, అల్లూరు; షేకు మహబూబ్ హుస్సేన్, గూడూరు; యల్. గోకుల్ దాస్, పడుగుపాడు; అప్పా అండ్ కో, మద్రాసు; బెజవాడ మెడికల్ స్టోర్సు, బెజవాడ; రాధాకృష్ణా మెడికల్ స్టోర్సు, ఏలూరు; ఆబ్బాసియా మెడికల్ హాల్, కాకినాడ; ఎ. యస్. రావు అండ్ కో, బందరు; ది మెడికల్ హాల్, గుంటూరు; తెనాలి; రాజా పెద్ద సుబ్బారాయుడుగారు, నంద్యాల; తదితర ముఖ్యమైన మందులషాపులలో విక్రయం.

## వీర్యబంద్? పరమ రహస్యం?

ఈ వృద్ధాప్యంలో నా సంసారసుఖం వస్తుందా? అని సందేహించి నిరాశచెందినవారున్నారు
కాని మా

## వీర్యబంద్ (రిజిస్టర్డ్)

వాడండి.

ఒకేమాత్ర అరగంటలో విలువఅయిన వీర్యాన్ని వజ్రంవలె గట్టిపరచి జీవితోత్సాహాన్ని యిస్తుంది. స్త్రీ వశీకరాన్ని కల్గిస్తుంది. మంచి ముఖవర్చస్సునిస్తుంది. నపుంసకత్వాన్ని పారద్రోలుతుంది. పుత్రసంతానమిస్తుంది. శుక్లనష్టాన్ని పోగొట్టి బలమును దేహాన్ని యిస్తుంది. 10,000 మందికి పైగా మహారాజులు, జమీందార్లు, గొప్పగొప్ప ఆంగ్ల డాక్టర్లు ఉపయోగించి మెచ్చుకొని బంగారు పతకాలు యిచ్చారు. వెంటనే మీరూ పరీక్షించండి.

1 సీసా మాత్రలు [20 రోజులకు] 2 రూపాయలు. ½ సీసా 1—4—0
వి. పి. చార్జీలు ప్రత్యేకం. కేటలాగు ఉచితం.

అమృతరత్నాకరం ఫార్మసీ,
53 గోవిందప్పనాయక్ వీధి, జి. టి. మద్రాసు.

# వార్తలు

శ్రీ దేవదాసు గాంధీ, యల్. సి. కిచ్చెనరు, టి. శివరావు, దేశబంధుదాసుగుప్త, జె. యన్. సాహ్నీ గార్లు అఖిలభారత పత్రికల సంపాదకుల స్థాయీ సంఘంవారిచే ప్రభుత్వానికి సలహాదార్లుగా ఎన్నుకోబడినారు. జె. యన్. సాహ్నీ ("నేషనల్ కాలు" సంపాదకులు) ఈ సలహాదార్ల సంఘానికి సమావేశకర్త.

*

మద్యనిషేధచట్టం అమలు జరుపడానికి గల్గిన కొన్ని యిబ్బందులను తొలగించడానికి బీహారు రాష్ట్రంలో ఒక సవరణబిల్లు తేబడినది. గవర్నరు గారు దానికి సమ్మతించారు. దీనివల్ల ఇదివరకు నిషేధంవున్న ప్రాంతాల్లో యిప్పుడూ నిషేధం కాని మద్యనిషేధ చట్టంక్రింద లోగడ తేబడిన కేసులన్నీ ఎగిరిపోతాయి.

*

నవంబరు 13 తేదీన బరంపురం మేజస్ట్రీటు కోర్టులో ఇండియారక్షణచట్టం 38 సెక్షను క్రిందనూ నెవర్తకుని కేసు విచారణకువచ్చింది. అధికార రీత్యా నిర్ణయింపబడిన రేటుకంటె ఎక్కువధరకు నూనెను వర్తకుడు (ముద్దాయి) విక్రయించినాడని విశ్వసించినందున మేజస్ట్రీటుగారు వర్తకునికి 500 రూపాయల జరిమానా, ఒకరోజు ఖైదు శిక్ష విధించినారు.

*

హసన్ బావా అనే నౌకరు ఉద్యోగంలో నుంచి తన్ను డిస్మిస్ చేసిన కడుపుమంటతో, పై అధికార్లయిన ఇద్దరు ఇంజనీర్లను కత్తితో పొడిచి చంపివేసినాడు. నెల్లూరు మేజస్ట్రీటు కేసు విచారించి అతనికి 6 సం॥ కఠినశిక్ష విధించాడు.

*

జనవరి నెలాఖరు వరకూ శ్రీ బి. పుల్లారెడ్డి గారినే కమిషనరుగా వుంచడానికి ప్రభుత్వం అంగీకరిస్తున్నందుకు సంతోషిస్తూ, పూర్తి గాను ఆ సంవత్సరాలూ? ఆయన్నే ఆపదవిలో వుంచడానికి ప్రభుత్వం అంగీకరిస్తే మంచిదని ఆంధ్ర కాంగ్రెసుసంఘం సూచనచేస్తున్నది.

*

అకోలాలో కాంగ్రెసుభవన నిర్మాణానికిగాను శ్రీ రామప్రసాద భారతీయ గారు 20 వేల రూపాయలు ధర్మంచేశారు.

*

శ్రీ డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్య గారి షష్టిపూర్తిని ఈనెల తే 24 దీన జరుపవలసినదిగా కోరుచు, ఆ ఉత్సవ సందర్భమున నిర్మాణకార్యక్రమంలోని ముఖ్యాంశమైన చరఖా పరిశ్రమలను గ్రామగ్రామాన, పట్టణపట్టణాన నెలకొల్పటంకు కృషిచేయవలెనని తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసుసంఘ కార్యదర్శి విస్సకోట సంతపవ్వాయిగారు ప్రకటిస్తున్నారు.

*

## 24 తేది ఆఖరు

కాంగ్రెసు సభ్యత్వఫారాల పట్టీలన్నీ, చందాలతోసహా ఈనెల 24వ తేది సాయంత్రంలోగా నెల్లూరుజిల్లా కాంగ్రెసుకార్యాలయానికి చేరవలెను. ఆ తర్వాతవస్తే అంగీకరింపబడవు.

—హనుమంతరావు.

50 సం॥లుగా ప్రఖ్యాతి చెందిన

మదనమంజరి మాత్రలు

ధాతుక్షీణత బలహీనతను, స్వప్న స్ఖలనము, ఇంద్రియ ఉద్రేకము మొదలైన గుణములను ఇచ్చును. ఇవి రక్తమును, వీర్యమును, అధిక పుష్టిని దేహమునకు తేజస్సును కలిగించును. వెల డబ్బీ రు 1

మదనమంజరి ఫార్మసీ, బైనాబజారు మదరాసు. బ్రాంచి: ఆర్యన్ ఫార్మసీ, ట్రంకురోడ్డు. ఏజంటు: ఓరియంటల్ స్టోర్సు.

## నెల్లూరు డి॥ము॥ కోర్టులో

అసలు 1940 సం॥రం నెం 155 రు.

వేమారెడ్డి రాఘవరెడ్డి ... వాది.

యెదిరి—

(1) వేమారెడ్డి లింగమ్మ వగైరా, (2) వంగా లక్ష్మమ్మ గారికి, సాకిన్ యల్లంతట, నెల్లూరు తాలూకా. ప్రతివాదులు.

యీ నెంబరు 1, 4 ప్రతివాదులు నీ పేరటికి వ్రాసియిచ్చియుండిన తే 20-7-35 దిగల విక్రయపత్రములో వమూదైన ప్రకారం దావా B షెడ్యూలు దాఖలా 1 టో ఆయిటము వగైరాలు వాదులను Bind చేయవని డిక్రీచేయవలసినదిగా నీ వగైరాలమీద వాది దావా తెచ్చియున్నాడు ఇందువిషయమై మీకు నోటీసునిమిత్తం తే 3-12-40 దికి వాయిదావేశియున్నది. సదరు వాయిదానాడు వుదయం 10 గంటలకు యీ కోర్టువారి యెదుట నీఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల నీ పరోక్షమందు తీర్మానం కాబడును.

నెల్లూరు 21-11-40 } ఆర్. వి. కృష్ణమూర్తి, వాదిప్లీడరు.

జె. రామయ్యగారి

## బిడ్డల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధి నివారిణి.

అద్భుత ఫలితము.

గ్యారంటీ యివ్వబడును.

నెలమందు రు 4-0-0 లు మాత్రమే

వైద్యవిద్వాన్ కొన్నలగడ్డ రామయ్య & సన్సు ట్రోంకరాజావారివీధి, నెల్లూరు.






## వర్షా కాలపు చలి!


అయితే మాత్రం?- తడియకా తప్పదు; తిరుగకా తప్పదు.

జడివాన కొడుతూవుంటే గడగడ లాడిపోతుంది దేహం. దానితో పరిసరములమీద చికాకు- ప్రాణముమీద చికాకు.

శరీరంలో—అందులోనూ వర్షాకాలంలో వేడి నెత్తురు ధారాళంగా ప్రవహించాలి. అప్పుడు యెంతటి వర్షమైనా- యెముకలు కొరికే యెంతటి చలియైనా సరే భరవాలేదు. ఉత్సాహముగా తిరుగుతూ పనులను చూచుకోవచ్చు.

వర్షాకాలములో వేడి నెత్తురు ధారాళముగా రక్తనాళములలో వృద్ధిపొందింప గలది "అమృత". అమృత సేవనము ఉష్ణరక్తమును ప్రసాదిస్తుంది. జీవితోత్సాహమును కలిగిస్తుంది.

...కేసరికుటీరం, మదరాసు- ఏజంట్లు: శీతారాం జనరల్ స్టోర్సు, బెజవాడ.




నరాల బలహీనతను మొదలగు వ్యాధులు లేకుండా సహపరుచును.

యీ ఔషధమును సేవించి గుణముకానివారికి దీని ఖరీదు ఖండితముగా వాపసు చేయబడును.

మనోశక్తిని, వపుంసకత్వము వీటిని పారద్రోలి యవ్వన వయస్సు గలవారికి శక్తిని ఖండితముగా నిచ్చును.

## మదన చింతామణి

30 దినములకు సీసా 1-కి ధర రూ 3-0-0.

తపాలా ప్యాకింగుచార్జి అ 0-8-0.

దీనిని సేవించిన రోజుల ఫలితమేమి! దేహము చల్లదనమునిచ్చి, వీర్యము గట్టిపరచి, నరములకు బలము తేపనశక్తిని రతికేళియందు అపరిమితము శక్తినిచ్చి, స్థైర్యము, కండపుష్టి, ముఖమునకు నొకవిధమైన కాంతినికలిగించి, రతిమన్మథుని మీద ప్రీతికలిగుండును. వీటికి పథ్యములేదు. వి. పి. పి. పంపుటకు వీలుండదు. ముందుగా రూ 3-8-0 పంపువారికి ఔషధమును తయారుచేసి పంపబడును.

శ్రీ వీరరాఘవ వైద్యశాల,
మత్తేరిమిట్ట, తడపోష్టు, నెల్లూరుజిల్లా.




ఒకసారి "వెల్ కమ్" బీడీ త్రాగిచూచిన దానిసువాసన, శ్రేష్ఠత మీరు తెలియగలరు—

## ఉచితము.

మీరు గనోరియా (సెగ లేక పచ్చ శాక) అను వ్యాధి నుండి బాగుపడుటలచిన మాచే వ్రాయబడిన:

"సెగరోగము"

అను పుస్తకమును చదువుడు. మీరు కార్డు వ్రాసిన తక్షణమే మందరకును పుస్తకము ఉచితముగా పంపెదము.

గనోరియా లేబరేటరీ,
నెల్లూరు.

## రేడియో మార్టు

(గోపాలవిలాస్ హోటలు ఎదురుగా పైన)
ట్రంకురోడ్డు, నెల్లూరు.

గవర్నమెంటు సర్టిఫికేట్లుపొందిన, అనుభవముగల రేడియో నిపుణులచే అన్నిరకముల రేడియోసెట్లు రిపేరు చేయబడును. క్రొత్త రేడియోలు, వాటిసామాన్లు, రేడియం బ్యాటరీలు కూడా సరసముగా దొరుకును.

## మావద్ద దొరకును

మావద్ద 24 N. P. H. బ్రిటానియా బాయిలరు, 12 x 24 K. Class యింజన్, మిల్లు సామానులు ఉన్నవి. మొదటి రెండు పురుషులు మార్షల్ కంపెనీవారివి.

వివరాలకు

యస్. వరదరాజులునాయుడు,
ఉస్మాన్ సాహెబ్ పేట, నెల్లూరు.

# "సవా సంజీవి"



త్రీవమగు కొరుకు, బట్టంటు, శెగశెగ, పచ్చరోగ, చీము కారుట, మూత్రము వచ్చు నపుడు మరుకు, మంట, పోటు, మూత్రము బొట్టు బొట్టుగా పడుట, కండ్లు తిరుగుట, పొత్తికడుపు నరములు బిగియుట, ఆకలి నైపుగాని, నైనగాని చిన్న పుండ్లు పుట్టుట, యింకా ఆనేక విధములైన సవా సంబంధమగు వ్యాధులను హరించును. చర్మముమీద తెలుపు, దద్దుర్లు, తామర మొదలగు ఆనేకవిధములైన చర్మవ్యాధులను గ్యారంటిగా హరించును.

20 మాత్రలు సీసా 1.కి 2—0—0

10 మాత్రలు 1—3—0.

యస్. వి. శాస్త్రి అండుకో.,
ముప్పవరం, పెరికేపిపోస్టు,
(వయా) ఒంగోలు.



# కాఫీ

ఎక్కువగా త్రాగండి.



[illegible]

నరసూస్ కమ్మదనము
అంతటను ఆదరింపబడుచున్నది.



# నరసూస్ కాఫీ

నరసూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,
సేలం.
దక్షిణ ఇండియా అంతటను బ్రాంచీలు కలవు.

హామీయైనది కమ్మదనము.
TG.N.S



# మా అభివందనాలు

## విశ్వమోహినిని

వైమర్శిక దృష్టితో చూచి సదభిప్రాయాలు వెలిబుచ్చిన పత్రికలకు మా అభివందనాలు

### పత్రికల అభిప్రాయాలు

విశ్వమోహినిలో ఆనేక రసవత్తరాంశాల కలయికవుంది. నటీనటులు యథార్థంలో చక్కని అభినయాన్ని ప్రదర్శించారు. ఫోటోగ్రఫీ విషయంలో మంచి తెలివితేటలు ప్రదర్శించారు. వై. వి. రావు ప్రేమాభినయం, నాగయ్య చలాకీయైన చలాకీథోరణీ ఆకర్షవంతంగా ఉన్నాయి. హిందీమెట్టులలో తెనుగుపాటలు సాఫీగా హాయిగా ఉన్నాయి. —హిందూ

* * *

కథలో, నటనలో, ఆకర్షణలో దక్షిణ హిందూ దేశంలో తెనుగు చిత్రములదే మొదటిమార్కు అని యీచిత్రం సుస్పష్టంగా రుజావు చేస్తూవుంది. —ఇండియన్ ఎక్స్‌ప్రెస్

* * *

కథావిధానం చక్కగావుంది. చిత్రానికి వడీ బిగువూవుంది. దక్షిణ ఫిలిం పరిశ్రమమీద హాస్యథోరణిలో యిది వ్యంగవిమర్శ చిత్రం నయనానందకరంగా వుంది. విశ్వమోహిని అందరినీ సంతృప్తిపరుస్తుంది. —శ్రీ ప్రెస్

* * *

పేచీలులేని—ఉద్రేకం కలిగించే చక్కనికథ, మిలమిల మెరుస్తూ చురుకలువేసే వ్యంగ్యథోరణి నిరపాయమైన కడుపుబ్బచేసే హాస్యం, పరిపూర్ణమైన డైరెక్షన్, యిది విశ్వమోహిని ప్రత్యేకత. —సండే టైమ్సు

* * *

సమునతప్పని కలాపాను అంతరాయమురాని సునాయాసమైన సన్నివేశాలతో నిండినచిత్రం విశ్వమోహిని. నటులకూ, ప్రొప్రయిటర్లకూ స్టూడియోకూ ఖ్యాతి తెచ్చే చిత్రం. —శ్రీ ఇండియా

* * *

చిత్రం విశిష్టంగావుందని అందరూ ముక్తకంఠంతో అంగీకరించడానికి కథ సులభంగా అర్థంకావడం మొదటి కారణం. రెండోది ఫోటోగ్రఫీ యే లోపమూలేకుండా కళ్లకి ఇంపుగా కనిపించడం—మాటలూ పాటలూ స్పష్టంగా వినబడ్డమూను, వీటితోబాటు నటీనటుల సమర్థాభినయాన్ని ప్రదర్శింప జేయడంలో దర్శకుడు చూపిన శ్రద్ధ. —ప్రజాబంధు

* * *

వినోదచిత్రమైనా, మృదుహాస్యంతోకూడి "చెరపకురా చెడెదవు" అనే నీతిని బోధిస్తున్నది. ఫోటోగ్రఫీ సౌండ్ రికార్డింగు ఉత్తమంగా వున్నది. —ప్రజామిత్ర

* * *

సౌండ్‌రికార్డింగు బాగా నేవుంది. ఫోటోగ్రఫీ అంతా నిర్దుష్టంగావుంది. డ్యాన్సు బాగుంది. చిత్రం మొత్తంగా ఆకర్షవంతంగావుంది. —గోల్ఫ్గుమి

* * *

విశ్వమోహిని చాలా ఉత్తమ శ్రేణికి చెందిన చిత్రం. ఎంతో బాగుంది. —ఆంధ్రప్రభ

# మహోజ్వల ద్వితీయ వారం
# విశ్వమోహిని ప్రదర్శనము

| | | | |
|---|---|---|---|
| మద్రాసు | పారగన్ టాకీసు | తెనాలి | వెంకటేశ్వర టాకీసు |
| బెజవాడ | మారుతి సినిమా | బెంగుళూరు | సాగర్ టాకీసు |
| విశాఖపట్నం | పూర్ణా థియేటర్ | నెల్లూరు - న్యూటాకీ పిక్చర్ పాలెసు | |
| కాకినాడ | సినిమా మెజస్టిక్ | సికింద్రాబాద్ | రాజేశ్వరీ టాకీసు |
| బందరు | మినర్వా టాకీసు | రాజమండ్రి | కృష్ణాపిక్చర్ పాలెసు |
| గుంటూరు | సరస్వతీ టాకీసు | ఏలూరు | రామకృష్ణా టాకీసు |

## వేలకొలదిగా వెళ్లిచూడండి.

వివరాలకు : శ్రీ జగదీశ్ ఫిలిమ్సు, 11, ఆరమ్మురోడ్, కీల్‌పాక్, మద్రాసు.

ఈ టాకీ గీతాలను హిస్ మాస్టర్స్ వాయిస్ రికార్డులలో వినుడు.

# 5 డిసంబరున, 9 కేంద్రాలలో విడుదల.



1940 లో వచ్చిన అన్ని చిత్రాలలోను చిత్రానికో
ప్రత్యేక స్థానముంది. ఇంతటి కమ్మని సంగీతం, రస
వత్తర సన్నివేశాలు, అత్యద్భుత అభినయం,
ఆదర్శ చలనచిత్రానికి అవసరమైన అన్నిహంగులూ
కలిగి మిమ్మల్ని ఆనందాబ్ధిలో ఓలలాడింప వస్తున్నది—

డైరెక్షన్:

భీమవరపు నరసింహారావు

నవ్యకళా

Distributors :
Sri
Sita Rama Pictures,
Gandhi Nagar, Bezwada.

Printer, Publisher, and Editor: N. Y. Ramanayudu, Zamin Ryot Power Press, 168 Dandavari St. Nellore.